మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక


రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :304 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 04-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



# కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు

ఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొదంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది.చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.తెలంగాణ ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# ఓరుగల్లు ఎర్ర బంగారానికి ప్రపంచస్థాయి గుర్తింపు..

మిర్చి పేటెంట్ రైట్స్ ఓన్లీ ఓరుగల్లు రైతులకే స్వంతం..! రికార్డు ధర పలికి ప్రపంచం వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఆ మిర్చి ఇప్పుడు భౌగోళిక గుర్తింపు (%+×% ట్యాగ్) సొంతం చేసుకుంది. వరంగల్ జిల్లాలో మాత్రమే సాగు జరిగే చపాట మిర్చి ప్రత్యేకత ఏంటి..? ఆ మిర్చికి భౌగోళిక గుర్తింపు ఎలా లభించింది..? వరంగల్ ఉమ్మడి జిల్లాలో మాత్రమే సాగు జరిగే ఆ మిర్చి ప్రత్యేకత ఏంటీ..? ఓరుగల్లు రైతుల వారసత్వ వ్యవసాయ ఉత్పత్తి ఎర్రబంగారం గురించి తెలుసు కోవాలనుకుంటే ఈ స్టోరీ చదవాల్సిందే!జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ పొందిన వస్తువుల జాబితాలో వరంగల్ చపాట మిరపకాయ చేరింది. ఇప్పటికే రికార్డుస్థాయి ధరతో దేశమంతా హాట్ హాట్ చర్చగా మారిన ఆ ఎర్ర బంగారం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే తెలంగాణ నుంచి భౌగోళిక గుర్తింపు దక్కించుకున్న పోచంపల్లి ఇక్కత్ చీరలు, కొండపల్లి బొమ్మలు, కరీంనగర్ సిల్వర్ పిలిగ్రీ, నిర్మల్ బొమ్మలు, హైదరాబాద్ హలీమ్ తోపాటు మరికొన్ని వస్తువుల జాబితాలో దేశంలోనే అత్యంత తీపి మిర్చి రకంలో ఒకటైన వరంగల్ చపాట మిర్చి స్థానం సాదించుకుంది. జీఐ ట్యాగ్ పొందిన ఓరుగల్లు మిర్చి ప్రపంచంలోనే సమ్ తింగ్ స్పెషల్ గా నిలుస్తుంది. దేశంలోనే అత్యధిక మిర్చి పంటను పండించే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిస్తే.. మిర్చి రకాలలో అరుదైన రకంగా చపాట మిర్చి నిలిచింది. కేవలం వరంగల్ ఉమ్మడి జిల్లాలో మాత్రమే సాగు జరిగే ఈ మిర్చి, సాధారణ మిర్చి కంటే పొడవు వెడల్పుగా అత్యధికంగా గింజలను కలిగి ఉంటుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు ఏడు వేల ఎకరాల్లో రైతులు చపాట మిర్చి సాగు చేస్తున్నారు. ఈ రైతులు ఎంతో కాలంగా పండిస్తున్న ఈ వెరైటీ మిరపలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. చపాట మిర్చిసాగుకు స్వయంగా రైతులే విత్తనోత్పత్తిని చేసుకుంటారు. పైగా పంట సాగులో కూలీల ఖర్చు కూడా చాలా తక్కువ. అందుకే చపాట మిర్చిసాగులో రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా కలిసోస్తుంది. ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతోకాలంగా ఈ చపాట మిర్చి పండిస్తున్నారు. ఈ మిర్చిపై జేవీఆర్ పరిశోధనా కేంద్రంలో చాలా కాలంగా పరిశోధనలు జరుగుతున్నాయి..

సింగిల్ పట్టి, లంబుకాయ, టమాట, చపాట మిర్చి తదితర పేర్లతో దీనిని 2లో





# సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలి: కిషన్ రెడ్డి



కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రార్ స్పాట్‌కి వెళ్లి రిపోర్ట్ అందించారని.. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. పర్యావరణ, ఫారెస్ట్ అనుమతులు తీసుకున్నారా.. అత్యవసరంగా ఎందుకు పనులు చేపట్టారని ప్రశ్నించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ సీఎస్‌ను ఆదేశించింది. ఏదైనా ఉల్లంఘన జరిగితే సీఎస్‌దే బాధ్యత అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని.. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. వీటన్నింటిపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది. కాగా.. సుప్రీంకోర్టు ఆదేశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల పచ్చదనాన్ని కాపాడటంపై తక్షణ స్టే మంజూరు చేయడం, సకాలంలో జోక్యం చేసుకున్నందుకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు.(ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్) రెడ్ లిస్ట్ కింద వర్గీకరించిన స్టార్ తాబేలుతో సహా గొప్ప జీవవైవిధ్యం ఉన్న ఈ ప్రాంతంలోని అనేక జంతు, వృక్ష జాతుల రక్షణలో ఇది మొదటి అడుగు.. సుప్రీం కోర్టు ఉదయం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వు ఉన్నప్పటికీ, కంచ గచ్చిబౌలి ప్రాంతంలో సుప్రీంకోర్టు ఆదేశానికి విరుద్ధంగా చెట్ల నరికివేతతో సహా భారీ కార్యకలాపాలు ఇప్పటికీ చేపట్టడం దురదృష్టకరం.. అంటూ కిషన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

# ఫేక్ వీడియోలు ప్రచారం.. ఆ పార్టీ నేతలపై కేసు నమోదు..

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి.నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్?గా మారాయి. అయితే యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు. దిలీప్, క్రిశాంక్ ఇద్దరూ హెచ్‌సీయూ అధికారులను సంప్రదించకుండా వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ప్రజల్లో అశాంతిని కలించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా భూముల వివాదంపై ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో పోస్టులు పెట్టారని తెలిపారు. వీరిపై



# ఓరుగల్లు ఎర్ర బంగారానికి ప్రపంచస్థాయి గుర్తింపు..

పిలుస్తుంటారు. మిరప కాయలు లావుగా, ఆకర్షణీయంగా ఉంటాయి. వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ప్రస్తుతం ఈ మిర్చిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్ నుండి గుజరాత్, ముంబై, అహ్మదాబాద్ మార్కెట్లకు తరలించి అక్కడి నుంచి వియత్నాం, థాయ్‌లాండ్, మలేషియా, ఇంగ్లండ్, అమెరికా తదితర దేశాలకు ఈ మిర్చి ఎగుమతి చేస్తున్నారు. ఆహారంలో కృత్రిమ రంగులను నిషేధించిన దేశాల్లో ఈ చపాట మిర్చికి ఎక్కువ డిమాండ్ ఉంది. కృత్రిమ ఆహార రంగులకు ప్రత్యామ్నాయంగా ఈ చపాట మిర్చిని ఉపయోగిస్తారు. ఇందులో నుంచి ఓల్యూరోసిస్ అనే ఎరుపు రంగు ద్రావణాన్ని తీసి ఫుడ్ కలర్‌గా వాడుతారు. మన దేశంలో ఎక్కువగా వీటిని పచ్చళ్ల తయారీలో వినియోగిస్తారు. వివిధ రకాల ఐస్ క్రీం రంగుల తయారీలోనూ చపాట మిర్చిని వినియోగిస్తున్నారు. ట్యాగ్ (భౌగోళిక గుర్తింపు) కోసం ఈ మిర్చి పుట్టుక, అవసరమైన సాగు విధానాలు, ఈ మిరపకున్న విశిష్టమైన లక్షణాలు, ప్రయోజనాలు, డిమాండ్ తదితర అంశాలపై మహబూబాబాద్‌లోని జెన్నారెడ్డి వెంకట్ రెడ్డి ఉద్యానవన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు ఏడాది కాలంగా అధ్యయనం చేసి ఒక సమగ్రమైన డాక్యుమెంట్‌ను రూపొందించారు. ఈ మిర్చిలోని పోషక విలువలను రాజేంద్రనగర్ లోని క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ లో రసాయనిక గుణాలను గుంటూరులోని స్పైస్ బోర్డు పరీక్ష చేసింది. జేవీఆర్ పరిశోధనా కేంద్రం చెన్నైలోని జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేశాయి. రెండేళ్ల పరిశోధన అనంతరం చపాట మిర్చికి జీఐ గుర్తింపు లభించింది. మార్చి 28వ తేదీన చపాట మిర్చి %+×% ట్యాగ్ గుర్తింపు స్వంతం చేసుకుంది. భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉంటుంది. మార్కెట్ అవకాశాలు విస్తారంగా ఉంటాయి. ఎగుమతులు కూడా అధికంగా ఉంటాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బంగినపల్లి మామిడి, తాండూరు కంది పప్పు మాత్రమే తెలుగు రాష్ట్రాల్లో భౌగోళిక గుర్తింపు ఉంది. అలాంటి ఉత్పత్తులను కొలిచే సాధనం స్కోవిల్లే స్కేల్ ద్వారా చపాట మిర్చిని పరీక్షించి చూశారు. మిగతా మిరపకాయల రకాలతో పోల్చి చూస్తే ఘాటు చాలా తక్కువ అని నిర్ధారణ అయింది. చపాట మిర్చి ఉష్ణ విలువ 4000–8000 మధ్య ఎస్‌హెచ్‌యూ ఉంటుంది. సాధారణ మిర్చి రకాలకు భిన్నంగా ప్రత్యేక ఆకారం, రంగు, రుచి కలిగిన చపాట మిర్చికి స్థానికంగానే కాకుండా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. 2022 సంవత్సరంలో క్వింటాల్ 96 వేల నుండి లక్ష రూపాయలకు పైగా ధరకు పలికి వరల్డ్ రికార్డు స్వంతం చేసుకుంది. ఈ మిర్చిని ఆహార శుద్ధి పరిశ్రమలు, రెస్టారెంట్లు, బేవరేజెస్, పచ్చళ్ల తయారీలో అధికంగా ఉపయోగిస్తున్నారు. ఈ మిరప రకానికి అంతర్జాతీయంగా మరీ ముఖ్యంగా తూర్పు ఆసియాలో విపరీతమైన డిమాండ్ ఉంది. చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు లభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. %+×% ట్యాగ్ పొందిన చపాట రైతులకు శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. వరంగల్ చపాట మిర్చి ఇక్కడి రైతులు వారసత్వ పంటగా కొనసాగుతుంది. జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ ట్యాగ్ తో మరింత మేలు జరుగుతుంది. ఓరుగల్లు చపాట మిర్చికి అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత డిమాండ్ పెరుగుతుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం



ధర్మసాగర్ ఏప్రిల్ 3 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉచిత సన్నబియ్యం పథకాన్ని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే బీద వర్గాలకు తెలుపు రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆలోచన చేసే ప్రభుత్వమని అందుకు కారణమే విప్లమాత్మకమైన నిర్ణయం తీసుకోవడమని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీకి ఒక సంవత్సరానికి ప్రభుత్వానికి 13500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని రాష్ట్రంలో కొత్తగా ఇవ్వబోయే 10 లక్షల రేషన్ కార్డులకు కలుపుకొని 1కోటి రేషన్ కార్డులు కాబోతున్నాయని వీటి ద్వారా మూడు కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు కాబోతున్నారని ఈ రేషన్ బియ్యం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం 8 వేల కోట్లు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 5500 కోట్లు చెల్లిస్తుందని అనగా 60 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తే 40 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అవగాహన లేని బిజెపి మంత్రులు బండి సంజయ్ 1 కిలో బియ్యానికి కేంద్ర ప్రభుత్వం 30 రూపాయలు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం 10 రూపాయలు ఇస్తుందని పరిపాలన పైన జ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నారని ఇప్పటికైనా కేంద్రమంత్రులు అవగాహనతో మాట్లాడాలని కోరుతున్నానని అన్నారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని అమలవుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకుంటుందని తెలంగాణకు కేంద్రం నుండి వచ్చే సాయం చేయాలి కానీ అది చేతకాకపోతే నోరు మూసుకొని కూర్చోవాలని హితబోధ చేశారు. హెచ్ సి యు భూములు ప్రభుత్వానివని కోర్టు తీర్పు వెల్లడించిందని గత ప్రభుత్వ బి ఆర్ ఎస్ సీఎం కూడా ప్రభుత్వ భూమి అని చెప్పారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమి విక్రయం ద్వారా వచ్చిన డబ్బులను సంక్షేమ పథకాలకు ఉపయోగించే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే కొందరు బిజెపి నాయకులు సిగ్గు లేకుండా రాజకీయం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అప్పులేనని అన్నారు. సన్న బియ్యం పథకానికి 3000 కోట్ల రూపాయల భారం రాజీవ్ వికాసం పథకానికి 6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పైన పడుతుందని 4,50,000 ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇచ్చిందని అన్నారు. బారాస బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడమే అజెండాగా పెట్టుకొని పని చేస్తున్నాయని సొంత యూట్యూబ్ ఛానల్ లు పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని దీని ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఐదు సంవత్సరాల గడువు ఇచ్చారని ఇప్పుడు కేవలం 16 మాసాలే అయిందని 6 గ్యారెంటీల ద్వారా ఇచ్చిన హామీలను ఆర్థిక వెసులుబాటు చూసుకొని ఆదాయ వనరులను పెంచుకొని ఒక్కొక్కటి అమలు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. బారాస ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వృధా చేసిందని దానికి పెట్టిన ఖర్చులు 5000 కోట్ల రూపాయలు దేవాదుల ప్రాజెక్టుకు పెడితే ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని పాటుపడుతుందని అన్నారు. నా నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయించడమే నా ప్రధాన అజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ ఆర్డీవో ఎంపీడీవో ఎమ్మార్వో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ మాజీ ప్రజా ప్రతినిధులు ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ రొండి రాజు బొడ్డు అరుణ రవీందర్ పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ మండల ప్రధాన కార్యదర్శి ఎం డి పాషా మాజీ జెడ్పిటిసి బొడ్డు వాసుదేవ్ కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు మహిళ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిఏలు కవిత రమాదేవి ధర్మసాగర్ రేషన్ డీలర్లు సన్న బియ్యం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణ బాలికలకు ఆత్మరక్షణ



సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):తిరుమలగిరి మండల కేంద్రంలో అని మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య అన్నారు. గురువారం ఉదయం అనంతారం మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినిలకు అందిస్తున్న కరాటే శిక్షణ ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూహా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకుహా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నెలలపాటు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నారన్నారు. సమాజంలో ప్రతిరోజు దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుల కోసం బయటకు పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని, దీనికి ప్రభుత్వం నిపుణులైన శిక్షకులతో కరాటే శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. కావున విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, మరియు ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్స్ గిలకత్తుల రాము గౌడు తో పాటు ఇతర మాస్టర్స్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 03: తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ వైస్ ఛైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చొరవతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందని, దేశం కోసం, ధర్మం కోసం, ఛత్రపతి శివాజీ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదేనన్నారు. ప్రతి ఒక్క యువకుడు ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ రాజు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, దాసరి శ్రీను పెద్దబోయిన అజయ్, ముత్యాల వెంకటేశ్వర్లు, లింగమల్లు, వీరబోయిన గంగరాజు, చిలుకల వెంకన్న, ఎండి అబ్దుల్,కోతి యాకన్న, ఉప్పుల శ్రీను, కొమ్ము జనార్దన్, బత్తుల జలేంధర్, బొంకూరి నాగయ్య, మంగళపల్లి నాగరాజు, చర్లపల్లి శంకర్, నారాయణదాసు వెంకన్న, అబ్దుల్, అక్కినపల్లి నరేష్, షేక్. హసేన్, రాము, కొండ పరుశ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## హెచ్ సి యూ భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయం చేస్తున్న ప్రతిపక్షాలు

నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):పది సంవత్సరాల టిఆర్ఎస్ గవర్నమెంట్ లో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతామని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. హెచ్ సి యు భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయం చేస్తూ వారిని వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు కూకట్పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు హెచ్ సి యు భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం ముఖ్యమంత్రిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు.దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత 10 ఏళ్లలో కూకట్పల్లి నియోజకవర్గంలో చెరువులు కుంటలు శిఖం భూములు చివరకు నాలాలను సైతం వదలకుండా కబ్జా చేసాడని వీటన్నింటి వ్యవహారం బయటకు తీస్తామని ఎమ్మెల్యే తీరును ఎండగడతామని బండి రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రభుత్వానికి చెందిన ప్రతి ఇంచ్ భూమిని కాపాడుకుంటున్నామని హౌసింగ్ బోర్డ్ కు చెందిన ప్రతి కాళీ స్థలానికి ఫెన్సింగ్ వేస్తున్నామన్నారు. యూనివర్సిటీ కి చెందిన ఒక అడుగు భూమి కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఆందోళన విరమించాలని సూచించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పేరుతో 1200 మంది విద్యార్థులను బలిగొన్న చరిత్ర టిఆర్ఎస్ ది అని ఇప్పుడు కూడా హెచ్ సి యు విద్యార్థులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందన్నారు.హెచ్ సి యు భూమి వివాదం పై టిఆర్ఎస్ బిజెపి విధానాలపై రమేష్ బాలానగర్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం 16 గంటలు పనిచేస్తున్నారని పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారన్నారు.తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు శిక్షణ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రేషన్ కార్డులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు కేవలం నోటిమాటలకే పరిమితమయ్యాయని రమేష్ విమర్శించారు. సన్న బియ్యం తో పాటు మరో 9 నిత్యావసర వస్తువుల కిట్ ను ప్రజలకు త్వరలోనే అందించనున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ కు ఇక భవిష్యత్తులో పుట్టగతులు ఉండబోవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి , తూము వేణు , లక్ష్మయ్య, దండగుల యాదగిరి, పుష్ప రెడ్డి ,గోపిశెట్టి రాఘవేంద్ర, కుక్కల రమేష్, మేకల రమేష్, మధు గౌడ్, ఐజాచ్ ,శివ చౌదరి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




# డీలర్ల సమస్యను పరిష్కరించాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేసిన కిరణ్ కుమార్ రెడ్డి**



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం జనగాం జిల్లా డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మావిడాల యశస్విని రెడ్డిని గురువారం గొల్లపల్లి గ్రామంలో కలిసి డీలర్ల డిమాండ్లను విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి తప్పకుండా డీలర్ల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇట్టి సమస్యను పరిష్కరించి డీలర్లకు న్యాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో,మా శెట్టి నరేష్, బూడిద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకానగర్ కాలనీ ఫేస్-2 లో అభయాంజనేయ స్వామి ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవం




బోడుప్పల్, ఏప్రిల్ 3 ( నమస్తే హైదరాబాద్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, చెంగిచెర్ల, ద్వారకా నగర్ కాలనీ ఫేస్–2లో అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో భాగంగా లక్ష్మణ స్వామి విగ్రహాన్ని డాక్టర్ లక్షెట్టి శ్రీధర్ , సంజన దంపతులు , రాముల వారి విగ్రహాన్ని వంగ మల్లేష్ గౌడ్, సీతమ్మ తల్లి విగ్రహాన్ని పడిగెల రవీందర్, , హనుమాన్ విగ్రహాన్ని ముంత జగన్, ఉత్సవ (కళ్యాణ) హనుమాన్ విగ్రహాన్ని తరిగొప్పుల అనిల్ కుమార్, సువర్చల దేవి విగ్రహాన్ని గుండ వినోద్ దాతలుగా సమర్పించారు. ఈ మహోత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో హోమాలు, యజ్ఞాలు నిర్వహిస్తూ ఘనంగా ప్రారంభించబడింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం వైభవంగా సాగిపోవడానికి భక్తులు, నిర్వాహకులు కృషి చేశారు. అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ద్వారకా నగర్ ఫేస్–2 కాలనీవాసులకు మరియు చెంగిచెర్ల గ్రామ ప్రజలకు ఎప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

## జై భీమ్ - జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ గా మాచర్ల అనిల్ నియామకం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 03: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ కొరకు చేపట్టబోయి జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరఫున తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్ నియమించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా నియామకానికి సహకరించిన పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, డిసిసి ప్రెసిడెంట్ చెవిటి వెంకన్న యాదవ్ కు మరియు చింతకుంట్ల వెంకన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను నమ్మి నాకు అప్పచెప్పిన బాధ్యతలను ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియాజేశారు.

# ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన సునీల్ కుమార్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 50,000/- వేల రూపాయలు మరియు హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్పెట్ కి చెందిన ఈరవల్లి పేరుమరావు కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 30,000/– ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,సీఎం



రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,నాయినేనీ చంద్రకాంత్ రావు,పాతూరి వెంకట్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి అనువైన ప్రతి సెంటు భూమికి రైతు భరోసా ఇవ్వాలి

## ఎండిన పంటలకు ఎకరానికి 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి

## తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 03: కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 31 నాటికి వ్యవసాయానికి అనువైన ప్రతి సెంటు భూమికి రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి మూడు ఎకరాలు దాటి ఇవ్వలేదని అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో గురువారం ఎండిపోయిన పంట పొలాలను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించి నిరసన తెలిపారు. అధికారం చేపట్టడం కోసం అబద్ధపు 420 హామీలు ఇచ్చి ప్రజలను రైతులను మోసం చేసిందని ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేసిన దాఖలాలు లేవని ఎద్దేవ చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని అసెంబ్లీలో నిలదీస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం కాలం గడుపుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంట పొలాలను సర్వే చేయించి ఎకరానికి 25000 నష్టపరిహారం అందించాలని కోరారు. ఇలాంటి అబద్ధపు హామీలు ఇచ్చి గద్దనెక్కిన ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు కడారి దాసు, మట్టిపల్లి వెంకట్, మల్యాల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు జట్టంగి రవి, బోల్లెద్దు శ్రవణ్, కలకోట్ల ఎలేజర్, మాజీ ఎంపీటీసీ మల్యాల వెంకన్న, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలి - డి.ఎస్.పి నరసింహా చారి




నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 3 ) ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి నడుచుకోవాలని సూర్యాపేట జిల్లా ఏఆర్డిఎస్పి నరసింహ చారి అన్నారు.పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ప్రజా సమస్యల పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అవగాహన లోపం వలన నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవించాలని ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని, లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.ఆవేశాలకు పోయి కొట్టుకొని జైలు పాలు కావద్దని సూచించారు. యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై తన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సైబర్ నేరగాల్ల మోసాలకు గురికావోద్ధని, ఫోన్ మెసేజ్లలో వచ్చే బ్లూ లింకులను అనుసరించవద్దని, అన్నారు. అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ ని రిసీవ్ చేసుకోవడం చేయవద్దు అని హనీట్రాప్ కు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే 1930 కి ఫోన్ చేసి పిర్యాదు చేయాలని అన్నారు. లోన్ యాప్లకు దూరంగా ఉండాలి. లాటరీ ఆఫర్లు అంటూ వచ్చే మెసేజ్లను నమ్మవద్దు. పాస్వర్డ్ ఓటిపి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి షేర్ చేయవద్దు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని వాళ్ళు చూపే ప్రలోభాలకు ఆశపడి మోసపోవద్దు.అదేవిధంగా మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. రాష్ డ్రైవింగ్ చేయవద్దని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని హెల్మెట్ ధరించాలని అతి వేగంగా వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తెలిపారు. పొలం పంచాయతీలో గెట్ల పంచాయతీలు ఏమైనా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని కొట్టుకోని కేసుల వరకు తెచ్చుకోవద్దని సూచించారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ ఎం. ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, పోలీస్ కానిస్టేబుల్స్ నరసింహారావు ఎల్లయ్య రాము దుర్గాప్రసాద్ కమలాకర్ వీరు నాయక్ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నమస్తే హైదరాబాద్ : :సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ 16 వ డివిజన్ పరిధిలోని జాన్ పాక గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఒక విప్లవాత్మక కార్యక్రమంగా నిర్వహిస్తుందని, ఎటువంటి అవకతవకలు జరగకుండా,ప్రజలకు సన్న బియ్యం పంపిణీ ఖచ్చితంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం పేద ప్రజల గురించి ఆలోచించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజల గురించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు పౌష్టికాహారం లేక అనారోగ్యానికి గురవుతున్నారని 2013లో ఆహార భద్రత చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ప్రతి పౌరుడు కి కడుపునిండా అన్నం తినే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,బడుగు బలహీన వర్గాలు, మైనార్టీ వర్గాల గురించి ఆలోచించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.బ్యాంకులను జాతీయ కరణ చేసి సామాన్యులకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది అని,అలాగే ఇందిరా ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేసామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీల అమలుతో పాటు,మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రివర్గం అమలు చేస్తున్నారన్నారు.

# పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

## గొల్లపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విచ్చేశారు వారికి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం డప్పు చప్పులతో కోలాట బృందంతో భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నిర్మించిన వాటర్ ప్లాంట్ ను తన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని. తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులుకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నాని అన్నారు. మహిళల కోసం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. రైతు బీమా రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకొచ్చిందని అన్నారు. ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు ప్రభుత్వం పొడిగించింది. ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని అందువలన నిరుద్యోగ యువత దీన్ని సద్వినియోగం





చేసుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం 50,000 ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని అన్నారు. జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులను ఎంపీటీసీలు జడ్పిటిసి లను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# నీర్మాల అంగన్వాడి కేంద్రంలో ఘనంగా చిన్నారి పుట్టినరోజు వేడుకలు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం నీ ర్మల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గురువారం జైష అజ్లీన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అంగన్వాడిలో చదువుతున్న అమ్మాయి పేరెంట్స్ జరీనా బేగం హుస్సేన్ పాషా పిల్లల కోసం ట్యాప్ కలిగిన వాటర్ క్యాన్ అంగన్వాడికి డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త కాలనీ వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా ఆలకుంట్ల వెంకన్న



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్త కాలనీ వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా ఆలకుంట్ల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలకుంట్ల వెంకన్న మాట్లాడుతూ కొత్త కాలనీ వడ్డెర సంఘం నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు వడ్డెర సంఘంలో ప్రతి ఒక్కరికి ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని తెలిపారు. వడ్డెర సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులకు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

## సహకార సంఘాలు అందిస్తున్న సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

## ముగిసిన సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులు

నమస్తే హైదరాబాద్ : :కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అన్ని పథకాలను రైతులకు అందజేస్తూ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) ప్రధాన కార్యాలయంలో తెలంగాణ సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధారిత వ్యవస్థ పై,సహకార సంఘాల అభివృద్ధి పై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా గురువారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికై దేశ వ్యాప్తంగా కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ నిర్వహించిన ఈ రెండు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వకారణమన్నారు.సహకార సంఘాలు కూడా వ్యాపారాలు విస్తరించుకుని రైతు ఉత్పత్తిదారుల సంస్థలా పని చేయాలని దీనిద్వారా సంఘాలు లాభాలను గడించాలని అన్నారు.సహకార సంఘాల సాధారణ సేవా కేంద్రాలుగా అన్ని సేవలు మీ సేవా మాదిరి అందిస్తూ రైతులకు దగ్గర కావాలని సూచించారు.దీర్ఘకాళిక రుణాలు అందించి అధిక ఆదాయాన్ని రైతులకు చేకూర్చే విధంగా కృషి చేయాలని కోరారు.ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేస్తూ ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.తమ బ్యాంకు టర్నోవర్ 870 కోట్ల నుండి 2 వేల 229 కోట్లకు చేరడం జరిగిందని ఎన్.పి.ఏ 7.55% నుండి 2.21% తీసుకుని రావడం జరిగిందని






వివరించారు.ఉమ్మడి జిల్లాలో 19 శాఖలుగా ఉన్న డిసిసిబి బ్యాంక్ సేవలను ఇప్పుడు 32 శాఖలుగా సేవలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.తమ నందనం సొసైటీ ద్వారా సూపర్ మార్కెట్ ను విజయవంతంగా నడుపుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ ఎండీ కేవీఎన్ అన్నపూర్ణ,నాబార్డ్ డీడీఎం చంద్ర శేఖర్,ఉమ్మడి జిల్లా సహకార అధికారులు సంజీవ రెడ్డి,నీరజ, రాజేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,వాల్య నాయక్, వెంకటేశ్వర్లు,సర్దార్ సింగ్,డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్,డిసిసిబి డైరెక్టరు జగన్ మోహన్ రావు,హరి ప్రసాద్,యాదగిరి రెడ్డి,పాక్స్,డిసిసిబి అధికారులు, ఉద్యోగస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ఒకటవ డివిజన్ సాయినగర్ కాలనీ ఎస్ రావుల సిగ్నేచర్ అపార్ట్ మెంటు లో ఛత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ముస్లిం రాజు నిరంకుశ మతమార్పిడి కి వ్యతిరేకంగా పోరాడి హిందువుల మనోభావాలు కాపాడిన చత్రపతి శివాజీ జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ హిందువుల ప్రాముఖ్యతను తెలియపరిచారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గొడిశాల సోమయ్య గౌడ్, సుంకోజు వెంకటేశ్వర్లు,భీమగని మల్లేష్ గౌడ్, దంతూరి అశోక్ గౌడ్,పెంట బాలరాజు, ఏనుగు హరిప్రసాద్ రెడ్డి,గడిపెల్లి తిరుపతి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల ఆత్మగౌరవ పథకంగా చరిత్రలో నిలవనున్న సన్న బియ్యం పంపిణీ

## వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

నమస్తే హైదరాబాద్ : లితెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకంగా చరిత్రలో నిలిచిపోతుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని,సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశానుసారం వారు కల్పించిన అవకాశం మేరకు పర్వతగిరి మండల కేంద్రంలోని రెండు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.తెల్ల రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని అలాగే పేద ప్రజల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో పేద ప్రజలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మాకమని కొనియాడారు.

# పాటపై తూటా-పాలకుల అణచివేత సభను జయప్రదం చేయాలి

## గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కోంఢ్ర నర్సింగరావు



నమస్తే హైదరాబాద్ : :గద్దర్ మీద తూటాలు పేల్చిన ఏప్రిల్ ఆరవ తారీఖున ఏర్పాటు చేసిన పాటపై తూటా–పాలకుల అణచివేత సభను జయప్రదం చేయాలని గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కోంఢ్ర నర్సింగరావు పిలుపునిచ్చారు. హన్మకొండలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దరన్న ప్రజలను మేల్కొల్పాలని ప్రయత్నిస్తే,పాలకులు కాల్పులు జరిపారని అన్నారు.ప్రశ్నించే వాళ్లను అణచివేయాలని పాలకులు అనేక విధాలుగా ప్రయత్నిస్తారని గద్దర్ ఉదంతం చాటి చెప్పిందని,ఆ సంఘటన జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ కమిటీ జనరల్ సెక్రటరీ డా.జిలుకర శ్రీనివాస్,గద్దర్ కమిటీ కార్యదర్శులు ఎబినైజర్,కెయు జాక్ నాయకులు మంద వీరస్వామి,టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్,అర్జున్,సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు నలిగంటి చంద్రమౌళి,విసికె వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి,బిఎల్ఎఫ్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

## హెచ్.సీ.యు భూముల వేలం ఆపాలి

నమస్తే హైదరాబాద్ : మంత్రి కొండ సురేఖ ఇంటిని ముట్టడించి బుధవారం అరెస్టై గురువారం వరకు సుబేదారి పోలీస్ స్టేషన్లో నిర్బంధించబడ్డ విద్యార్థి సంఘాల నాయకులకు వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పరామర్శించారు.సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠి చార్జినీ నిరసిస్తూ,400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వెయ్యొద్దంటూ డిమాండ్ చేస్తూ,మంత్రి కొండ సురేఖ స్పందించాలనీ బుధవారం మంత్రి ఇంటిని శాంతియుతంగా ముట్టడించి నిరసన తెలియజేస్తున్న విద్యార్థి నాయకులను హడావిడిగా అరెస్టు చేసి బుధవారం నుంచి గురువారం వరకు నిర్బంధించడం అప్రజాస్వామికం అని,వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అరెస్టు అయిన విద్యార్థి నాయకులను వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి,సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, సిపిఐ రాష్ట్ర నాయకులు శిరబోయిన కరుణాకర్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ లు సుబేదారి పోలీస్ స్టేషన్ లో పరామర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏడో హామీగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉంటుందని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి,రాష్ట్రాన్ని రణరంగంగా మారుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం రేవంత్ రెడ్డి అహంకారానికి పరాకాష్ట అని అన్నారు.ప్రభుత్వ భూములతో పాటు పర్యావరణాన్ని,ప్రకృతిని ముందు తరాలకు అందించాల్సిన ప్రభుత్వం ఈరోజు తన కొమ్మను తానే నరుక్కున్న విధంగా హెచ్.సి.యు. 400 ఎకరాల భూములను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేయడం దుర్మార్గమైన చర్యలన్నారు.వెంటనే భూముల వేలాన్ని ఆపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్.సీ.యు. విద్యార్థులతోపాటు తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.సుబేదారి,కేయూ,హనుమకొండ పోలీస్ స్టేషన్లలో అరెస్టు అయిన కె.యు.విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు), భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు),బైరపాక ప్రశాంత్,జట్టి రాజేందర్,ఆరూరి రంజిత్,సురేష్, అనిల్ (బి.ఆర్.ఎస్.వి),హకీం నవీద్ (ఏ.ఐ.ఎస్.బి),
కే.శ్రావణ్ (డి.ఎస్.ఏ),మాలోత్ రాజేష్ (యుఎస్ఎఫ్ఐ),మంద నరేష్ (ఏ.బి.ఎస్.ఫ్),మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు),ఎల్తూరి సాయికుమార్ (ఎస్.ఎస్.యు),కుమ్మరి శ్రీనాథ్ (ఎమ్.ఎన్.ఎఫ్), శివ నాస్తిక్ (బిఎస్ఎఫ్),మిస్రీనా సుల్తాన్,రాచకొండ రంజిత్,వంశీ,ముషరాఫ్ (పి.డి.ఎస్.యు),గణేష్ (డిఎస్ఏ),వినయ్ (ఏ.ఐ.ఎస్.ఎఫ్) తదితరులు ఉన్నారు.




# హెచ్.సి.యు భూములను పరిరక్షించండి

## మరోసారి పార్లమెంటులో గలమెత్తిన ఎంపీ రవిచంద్ర



నమస్తే హైదరాబాద్ : :బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు)భూములు అన్యాక్రాంతం కాకుండా,వాటి పరిరక్షణకు తన వంతు కృషి సల్పుతున్నారు.గచ్చిబౌలి వద్ద నెలకొన్న ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఉన్న భూముల్లో 400 ఎకరాలను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాల్సిందిగా కేంద్రాన్ని మరోసారి కోరారు. అత్యంత విలువైన ఈ భూములను పరిరక్షించాల్సిన అవసరం గురించి మంగళవారం రాజ్యసభలో మాట్లాడిన ఎంపీ రవిచంద్ర,బుధవారం సహచర ఎంపీలు,బీఆర్ఎస్ నాయకులతో పాటు సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి వినతిపత్రం అందజేయడం తెలిసిందే.అలాగే,ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో యూనివర్సిటీ భూముల అంశాన్ని తిరిగి లేవనెత్తారు.ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అడ్డుకోవాలని చూసినా కూడా ఆయన ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తప్పుడు వైఖరిని ఎండగట్టారు. విద్యా,పరిశోధనా,నైపుణ్యాభివృద్ధికి,విద్యార్థుల భవిష్యత్తు అవసరాల కోసం యూనివర్సిటీకి చెందిన విలువైన ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై,మనందరిపై ఉందని అన్నారు.హెచ్ సీయు క్యాంపస్ లోని ఈ భూముల్లో నీటి వనరులతో పాటు అరుదైన వృక్ష సంపద,పక్షి జాతులు,భారీ రాళ్ల వరుసలు,జింకలు,మన జాతీయ పక్షి అయిన నెమళ్లు,తాబేళ్లు,సరీసృపాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని,వాటి మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.చక్కని జీవవైవిధ్యంతో కూడిన ఇక్కడ నుంచే కాంక్రీట్ జంగల్ గా మారిన పరిసర ప్రాంతాలకు సహజ వాయువు లభిస్తున్నదని తెలిపారు.ఇటువంటి భూముల్ని వేలం వేసేందుకుగాను అందులో ఉన్న భారీ వృక్షాలను రాత్రిపగలు అనే తేడా లేకుండా జేసీబీలు, ప్రొక్లైనర్లతో యధేచ్ఛగా నరికేస్తున్నారని,వద్దని అడ్డుపడుతున్న విద్యార్థులు,అధ్యాపకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తూ భయాందోళన సృష్టిస్తున్నారని చెప్పారు.ఇందుకు సంబంధించిన ఫోటోలు,వీడియోలను కూడా సభకు సమర్పిస్తానని తెలిపారు.కూడా చెట్లను నర్కేస్తు పచ్చదనాన్ని, పర్యావరణాన్ని విధ్వంసం చేసే హక్కు ఎవరికి కూడా లేదని,ఈ భూములను వేలం వేయకుండా, అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు.

# అసమర్ధ కాంగ్రెస్ సర్కార్ పై ఇక సమరమే

## స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి

## ఆరు గ్యారెంటీలు,420 హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

## జిల్లా పదాధికారుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దిశానిర్దేశం







నమస్తే హైదరాబాద్ : :అసమర్థ కాంగ్రెస్ సర్కార్ పై ఇక సమరం చేయనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి తెలిపారు.గురువారం ధర్మారంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ జిల్లా స్థాయి పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి హాజరయ్యారు.అనంతరం మాధవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ఉద్యమ కార్యచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని బీజేపీ నిర్ణయించి,రైతు వ్యవసాయ కూలీలు,మహిళలు,నిరుద్యోగ, యువత ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడాలని తీర్మానించి,రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగున నిలదీసి ఒత్తిడి తీసుకువచ్చేలా ఆయా అంశాలపై ఆందోళన నిరసనలకు సిద్ధం కావాలని తీర్మానించినట్లు తెలిపారు.కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేరుస్తూ,అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ పార్టీ అని గుర్తుకు చేస్తూ రాబోయే రోజుల్లో ఏప్రిల్ 6 తేదీన బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం,సంస్థాగతంగా చేయవలసిన కార్యక్రమాలపై,భారత రాజకీయాల్లో బీజేపీ తీసుకొచ్చిన సంస్కరణలు,ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో గత 10 సంవత్సరాల కాలంలో వికసిత్ భారత్ దిశగా ప్రయనిస్తున్న విధానాన్ని వివరించారు.త్వరలో చేపట్టబోయే కార్యక్రమాలు ఏప్రిల్ 6 బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, ఏప్రిల్ 11జ్యోతిరావు పూలే జయంతి.
ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలి.మండలాల, డివిజనుల వారిగా క్రియాశీలక కార్యకర్తల సమావేశాలు,గావ్ చలో,బస్తి చలో అభియాన్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఇతర విషయాలపై తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్,వన్నాల వెంకటరమణ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామచందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి,డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు,జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్,జిల్లా,మండల పదాధికారులు,మండల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,వివిధ మోర్చా ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కార్ సరికొత్త ఆలోచన.. ఇక వారికి పండగే పండగ

ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు చెరువులు, శిఖం భూముల సంరక్షణ కోసం ప్రభుత్వం ఓ కొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో చేపల కొలనులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో చెరువులను తవ్వించడంతో గ్రామస్తులకు ఉపాధితో పాటు ..మత్స్యకారుల ఆదాయాన్ని అంధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు ప్రభుత్వం ఈ బాధ్యతలను అప్పగించింది.ఈ నేపథ్యంలోనే ఉపాధి హామీ అధికారులు తమ పరిధిలోని చెరువులు, కుంటల సందర్శించి..చేపల కొలనుల ఏర్పాటుకు అనువైన భూములను గుర్తిస్తారు. ఆ తర్వాత స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, మత్స్యశాఖల అధికారుల అనుమతులు తీసుకుంటారు. ఇదంతా పూర్తైన తర్వాత ఈ ప్రతిపాదనను జిల్లా కలెక్టర్?కు పంపి అక్కడ ఆమోదం లభించిన తర్వాత పనులు చేపడతారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద 13కోట్ల పనిదినాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఒక్కో గ్రామంలో 3,300 పనిదినాలు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే కొలనుల ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ చేపల కొలనులను చెరువుకు 100 నుంచి 300 మీటర్ల దూరంలో నిర్మించనున్నారు. 14 మీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పు, రెండు మీటర్ల లోతులో చేపల కొలనులు నిర్మించనున్నారు. చెరువులకు సమీపంలో నిర్మాణాలు చేపట్టడంతో పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేసుకునేందుకు వీలుగా ఉంటుంది.

## నిరుపేదలకు పౌష్టికాహారం అందించాలనే సన్నబియ్యం పంపిణీ

### సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తహసీల్దార్ విజయ్ సాగర్





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ పథకంతో నిరుపేదలందరికి పౌష్టికాహారం అందుతుందని వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ అన్నారు.గురువారం వర్ధన్నపేట మండలంలోని రామారం,ఇల్లంద గ్రామాల్లోని చౌక ధరల దుకాణంలలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి తహసీల్దార్ విజయ్ సాగర్ ముఖ్య అతిధిగా హాజరై బియ్యం పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వం ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, నాయకులు మల్లెపాక నమ్మయ్య,మరుపట్ల సాయికుమార్,నిమ్మనబోయిన పైడి,జోగుల పరశు రాము,దాదా సాహెబ్, గ్రామ కార్యదర్శి రామారావు,మార్కెట్ డైరెక్టర్ కర్ర మాలతీ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధికారులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**నమస్తే హైదరాబాద్ :** :వివిధ అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయుంచుకున్న పేద ప్రజలకు వైద్య ఖర్చుల సహాయ నిమిత్తం మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రి సహాయ నిది నుండి 14 మంది లబ్దిదారులకు రూ 7,00,000 మొత్తాన్ని మంజూరూ చేయించి వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచారు.గురువారం లబ్దిదారులకు మంజూరయిన మొత్తాన్ని చెక్ రూపంలో అందించారు.ఈ సందర్బంగా లబ్ధిదారులు ఎమ్మెల్సీ సారయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో 25 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష - శ్రీమాన్,సీనియర్ కాంగ్రెస్ నేతలు గోరంటల రాజు, బిళ్ళ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**నమస్తే హైదరాబాద్ :** :రాష్ట్రంలో పెద్దవాళ్లు, పేదవాళు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన అన్నం తినాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.వేలేరు మండలం గుండ్లసాగర్, సోడాషాపల్లి,వేలేరు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఆనాడు 2 రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఈ రోజు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా అదే స్థాయిలో గుర్తిండిపోతుందని అన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ మార్గల్లో రాష్ట్రం దాటి,దేశం దాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదల కడుపు నింపాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఒక్కరికీ 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేసిందని అన్నారు.సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవినీతి,అక్రమాలకు తావు లేకుండా పంపిణీ జరగాలని ప్రభుత్వం అందించే సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వచ్చే వర్షాకాలంలోపు మల్లన్న గండి లిఫ్ట్ పనులను పూర్తి చేసి వేలేరు, చిల్పూర్ మండలాలకు సాగునీరు అందించే బాధ్యతనాదని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధిని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రతీ రోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాని వెల్లడించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాలువల వెంట తిరుగుతూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం,పూడికతీత,చెట్ల తొలగింపు వంటి పనులను వేగవంతం చేసి పంటలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. మరో ఏడాది కాలంలో నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్దే తన ఏకైక ఎజెండా అని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ గీసుగొండ మండల చైర్మన్ గా మంద రాజేందర్



**నమస్తే హైదరాబాద్ :** జాతీయ మానవ హక్కుల కమిటీ గీసుగొండ మండల చైర్మన్ గా మంద రాజేందర్ ను నియమకం అయ్యారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్,రాష్ట్ర చైర్మన్ బద్దిపడీగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాల్నే లక్ష్మి,జిల్లా చైర్మన్ గంగుల అశోక్ ఆద్వర్యంలో వరంగల్ జిల్లా గీసుకొండ మండలం చైర్మన్ గా మంద రాజేందర్ ను గురువారం నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ హెచ్ ఆర్ సి సంస్థలో సభ్యుడిగా ఎల్లప్పుడూ రాష్ట్ర చైర్మన్,జిల్లా చైర్మన్ లకు సహకరిస్తానని సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని,పేద ప్రజల తరఫున చట్టపరమైన ప్రక్రియలో మన హక్కులకు భంగం కలుగకుండా కృషి చేస్తానని అన్నారు.

## వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యశారద ఆకస్మిక తనిఖీ



**నమస్తే హైదరాబాద్ :** :వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యశారద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ముందున్న పలు జిరాక్స్ సెంటర్లలో అధిక ధరలతో కార్యాలయం సంబంధించిన ఫారంలను జిరాక్స్ సెంటర్ల యాజమాన్యం విక్రయించడం జరుగుతుందని పిర్యాదులు రావడంతో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తహసీల్దార్ కార్యాలయం ముందు ఉన్న జిరాక్స్ సెంటర్లను సాయంత్రం లోపు తొలగించాలని తహసీల్దార్ ఇక్బాల్ కు జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆదేశాలు జారీ చేశారు.

## స్వచ్ఛ చాంపియన్ గా డాక్టర్ అనితా రెడ్డికి గుర్తింపు

**నమస్తే హైదరాబాద్ :** :అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ,గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ నుండి స్వచ్ఛ చాంపియన్ సర్టిఫికేట్ ను మున్సిపల్ అధికారుల చేతుల మీదుగా గురువారం అందుకున్నారు.ఇంట్లో,నగరంలో అధికంగా చెట్లు నాటడం,తడి చెత్త పొడి చెత్త వేరుచేయడం,సెప్టిక్ టాంక్ క్లీనింగ్,నీటి పొదుపు,ఇంకుడు గుంతలు కాలుష్య నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో కొన్ని సంవత్సరాలుగా చురుగ్గా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తుంన్నందుకు,స్వచ్ఛ వరంగల్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుంన్నందుకు గాను స్వచ్ఛ చాంపియన్ గా గుర్తించి సర్టిఫికేట్ తో గౌరవించామని మునిసిపల్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛ చాంపియన్ గా గుర్తించడం సంతోషంగా ఉందని,ఇక ముందు మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ఇది ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని,మన నగరాన్ని కాపాడుకోవడం అనేది మన బాద్యత అని,మన నగరాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు.

# సోనియాగాంధీని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**నమస్తే హైదరాబాద్ :** :కాంగ్రెస్ పార్టీ అదినాయకురాలు సోనియాగాంధీని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు.గురువారం సీపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా సోనియా గాంధీని ఎంపీ డా. కడియం కావ్య కలిశారు.ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రగతి పై చర్చించినట్లు తెలిపారు.




# అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి
## సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**నమస్తే హైదరాబాద్ :** అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా,విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ,పోలీసు,హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు.పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు,వడగండ్లు పడుతున్నందున జిల్లా కలెక్టర్లు,పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# భారీ వర్షానికి ఊడి పడ్డ చార్మినార్ పెచ్చులు
## భయంతో జనం పరుగులు




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్? కు బ్రాండ్ గా ఉన్న చార్మినార్ వద్ద పెనుప్రమాదం తప్పింది.గురువారం నగరంలో పడిన భారీ వర్షానికి భాగ్యలక్ష్మి ఆలయం వైపున మినార్? నుంచి పెచ్చులూడి పడ్డాయి.దీంతో పర్యాటకులు భయాందోళనకు గురై.. పరుగులు తీశారు.గతంలో రిపేర్? చేసిన మినార్? నుంచి పెచ్చులూడిపడినట్లు నిర్ధారణ అయింది.సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు.పెచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు.మినార్‌కు మరోమారు మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు.హైదరాబాద్ లో గురువారం అకాల వర్షం బీభత్సం సృష్టించింది.మధ్యాహ్నం నుంచి ఉరుములతో,మెరుపులతో భారీగా వర్షం కురిసింది.దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. హైదరాబాద్లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి.

# కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరత తీర్చాలి

### పార్లమెంట్ లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
### కాజీపేట,సికింద్రాబాద్ డివిజన్ పట్ల రైల్వే అధికారులు పక్షపాత ధోరణి
### కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలింపు
### ప్రస్తుత కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు
### కాజీపేటలోని ఉద్యోగులపై అధిక భారం

**నమస్తే హైదరాబాద్ :** :కాజీపేటలోని లోకో రన్నింగ్ స్టేషన్‌లో ఖాళీ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే మంత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.దక్షిణ మధ్య రైల్వేలో అతిపెద్ద డిపోగా ఉన్న కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని వివిధ కారణాలతో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారం పార్లమెంట్ సమావేశాల్లో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరత పై ఎంపీ గళమెత్తారు.గత 15 ఏళ్లలో 500 మందికి పైగా ఉద్యోగులను స్థానికత వివిధ కారణాలతో రైల్వే అధికారులు విజయవాడలోని ఒక చిన్న లోకో రన్నింగ్ డిపోకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను బదిలీ చేసారు.ప్రస్తుతం కాజీపేటలో మంజూరైన 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు.ప్రస్తుతం మళ్లీ కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్‌కు రైల్వే 184 కొత్త పోస్టింగ్‌లు మంజూరు చేసినప్పటికి,పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి




ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని తెలియజేశారు.ఇప్పటికే 1100 మంది ఉద్యోగులు పనిచేస్తున్న విజయవాడ లోకో రన్నింగ్ డిపోకు వీరందరినీ అక్కడకు తరలించడం ఆశ్చర్యకరం అన్నారు. ముఖ్యంగా కాజీపేట,సికింద్రాబాద్ డివిజన్ పట్ల రైల్వే అధికారులు పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.రైల్వే శాఖ మంత్రి దయచేసి సమస్యను సానుకూలంగా పరిశీలించి, కాజీపేటలోని లోకో రన్నింగ్ స్టేషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

### వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రహదారులను అభివృద్ధి చేయాలి
### భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలి
### విజ్ఞప్తి చేసిన ఎంపి డా.కడియం కావ్య





**నమస్తే హైదరాబాద్ :** :కేంద్ర రోడ్డు రవాణా,రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధితో పాటు వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి ఎంపీ డా.కడియం కావ్య వినతిపత్రం సమర్పించారు.ఎన్ హెచ్ -163 జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని నిడిగొండ, రఘునాథపల్లి,చాగల్,చిన్నపెండ్యాల,కరుణాపురం గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో గ్రామస్తులు వివిధ అవసరాల నిమిత్తం రోడ్డు దాటుతుండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాదచారులకు ఉపయోగపడేలా ఆయా గ్రామాల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందని వెల్లడించారు. వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జనగామ ఆర్‌ఓబీ నుండి కరుణపురం వరకు అన్ని గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేశారని కానీ ఆ డ్రైనేజీలోని నీరు బయటకు వెళ్లకుండా గ్రామాల్లోకి వస్తుందని,డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని కోరారు.వరంగల్-జనగాం ఎంట్రీ పాయింట్ వద్ద నాలుగు రోడ్లను కలిపే జంక్షన్ పాయింట్ ఉందని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ట్రాఫిక్ భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకుని జంక్షన్ పాయింట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్ హెచ్ -163ని దాటే జనగామ సూర్యాపేట నేషనల్ హైవే ఆర్‌ఓబీ వద్ద ఉన్న అప్రోచ్ రోడ్లు చాలా ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో ఆయా పాయింట్ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.అప్రోచ్ రోడ్‌ల విస్తరణ పనులు చేపట్టినందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు.భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు కోరారు.గనులు,అడవులతో సహజ వనరులు సమృద్ధిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో పారిశ్రామిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నందున ట్రాఫిక్ పెరిగిపోయి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వివరించారు.ఈ సమస్య పరిష్కార దిశగా భూపాలపల్లి పట్టణం చుట్టూ బైపాస్ రహదారిని 2024-25 వార్షిక ప్రణాళికలో చేర్చాలని మరియు దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని అభ్యర్థించారు.దీంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు భూపాలపల్లి ప్రాంతం యొక్క పూర్తి ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంటనే డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలియజేశారు.

# కట్టుకున్న మొగున్ని కాటికి పంపింది

## భర్తను హత్య చేయించిన భార్య ప్రియునితో కలిసి పక్కా స్కెచ్




నమస్తే హైదరాబాద్ : : మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోరింగ్ తండా సమీపంలో ఈనెల ఒకటవతేదీన జరిగిన హత్య మిస్టరీని మహబూబాబాద్ పోలీస్ లు రెండురోజుల్లోనే చేదించారు.ప్రియుని సహాయంతో కట్టుకున్న బార్యే అత్యంత కిరాతకంగా భర్తను హత్య చేయించినట్లు ధృవీకరించారు.

దంతాలపల్లి మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో హెల్త్ సూపర్ వైజర్ గా పనిచేస్తున్న పార్థసారథిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసారనే సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు తీగలాగితే మృతుని భార్య వివాహేతరసంబంధం డొంకంతా కదిలింది. ప్రియుడితో ఉండేందుకు భర్త అడ్డుగా ఉన్నాడనే ఆలోచనతో సుపారీ ఇచ్చి మరీ హత్య చేయించిన వాస్తవాలు వెలుగు చూసాయి.ఈ.. హత్యోదంతం కేసు తాలూకు వివరాలను లిమహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.హత్యకు గురైన పార్థసారథి భార్య తాటి స్వప్నకు,ప్రభుత్వ ఉపాధ్యాయుడైన వెంకట విద్యాసాగర్ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం, వివాహేతర సంబంధంగా మారింది.ఈ..అంశంపై పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు జరగడం, సర్దుబాటు చేసుకోవడం,చెడు మార్గాలు పట్టకుండా కలిసి ఉండాలని నచ్చచెప్పడాలు,తిరిగి భార్యాభర్తలు కలిసి ఉ ండడం ఇలా చాలా జరిగాయి.అయినప్పటికీ స్వప్న,విద్యాసాగర్ ల మద్య వివాహేతర సంబందం చాటుమాటుగా కొనసాగుతూనే ఉంది.ఈ విషయంలో భార్యాభర్తలకు చాలాసార్లు గొడవలు అయ్యాయి. భర్త,బందువులు హెచ్చరించిన వారి వివాహేతర సంబంధం మాత్రం మానుకోలేదు.పార్థసారథి హత్య జరగగానే ఆయన కుటుంబసభ్యులు ఈ అంశాలను తెలపడంతో పోలీసులు ఆ..కోణంలో దర్యాప్తు జరపగా స్వప్న,విద్యాసాగర్ తామే హత్య చేయించామని ఒప్పుకున్నారు.స్వప్న భర్త అయిన మృతుడు మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి లో ఉద్యోగం చేస్తుండగా అస్తమానం భార్యకు వీడియోకాల్స్ చేస్తూ,అనుమానంతో ఇబ్బంది పెడుతున్నాడు.అతనిని ఎలాగైనా అడ్డుతప్పించాలనే ఉద్దేశ్యంతో స్వప్న,సాగర్ లు, వినయ్ కుమార్,శివశంకర్,వంశీల సహాయం కోరారు.పార్థసారథిని హత్య చేసేందుకు ఐదు లక్షల రూపాయలు సుపారిగా ఇచ్చేందుకు ఒప్పుకున్నారు.పార్థసారథి ఉగాది సెలవులకు మార్చి 28వ తేదీన కొత్తగూడెం వచ్చి అక్కడ నుండి మార్చి 31వ తేదీన తిరిగి డ్యూటీలో జాయిన్ అవ్వడం కోసం దంతాలపల్లి బయలుదేరాడు. ఈ..విషయమును పార్థసారథి భార్య అయిన స్వప్న,సాగర్ కు ఫోన్ ద్వారా తెలియపరచింది.అదే విషయాన్ని సాగర్ సుపారీ హంతకులకు చెప్పి ఇనోవా క్రిస్టా వాహనాన్ని,కొంత నగదును ఇచ్చి హత్య చేయడానికి పంపించాడు.వారు పార్థసారథిని అనుసరిస్తూ వచ్చి మహబూబాబాద్ దాటిన తర్వాత బోరింగ్ తండా సమీపంలో హత్య చేసారని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ తెలిపారు.ప్రస్తుతం తాటి స్వప్న, వెంకట విద్యాసాగర్ ను అరెస్ట్ చేయడం జరిగిందని, మిగిలిన వారి కోసం పోలీస్ బృందాలు వెతుకుతున్నాయని తెలిపారు.విచారణలో వేగంగా స్పందించి,కేసును చేదించి,అరెస్ట్ చ్ఛేసిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, బయ్యారం సిఐ రవికుమార్,గూడూర్ సిఐ సూర్యప్రకాష్,ఎస్బీ సిఐ చంద్రమౌళి,సిసిఎస్ సిఐ హాతీరాంలతోపాటు,మహబూబాబాద్ రూరల్ ఎస్ఐ దీపిక,గూడూరు ఎస్ఐ గిరిధర్ రెడ్డి, కేసముద్రం,బయ్యారం,కురవి ఎస్ఐ సతీష్ లను, ఐటికోర్ సిబ్బందిని,ఇతర పోలీస్ సిబ్బందిని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించినారు.

# అనారోగ్యంతో కమ్యూనిటీ కోఆర్డినేటర్ ప్రశాంత్ మృతి

### ప్రశాంత్ పార్థివ దేహానికి నివాళులర్పించిన డిఆర్డిఓ శ్రీనివాస్ భారీగా తరలివచ్చిన ఉమ్మడి వరంగల్ జిల్లా సెర్ప్ ఉద్యోగులు అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికిన ఉద్యోగ సంఘాల నాయకులు




నమస్తే హైదరాబాద్ : :ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐనవోలు మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్–డిఆర్డిఎ) కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న మండలంలోని నందనం గ్రామానికి చెందిన తాడూరి ప్రశాంత్ (42) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు.సమాచారం అందుకున్న హనుమకొండ జిల్లా డిఆర్డిఓ మేన శ్రీనివాస్ అడిషనల్ డిఆర్డిఓ సుధీర్లతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్,వరంగల్, హనుమకొండ,జనగామ జిల్లాల ప్రాజెక్టు మేనేజర్లు, ఏపీఎంలు,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు,గ్రామ,మండల సమైక్య ఉద్యోగులు,వివోఏలు భారీగా తరలివచ్చి పార్టీ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రశాంత్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు.ప్రశాంత్ గతంలో రాయపర్తి,వర్ధన్నపేట మండలాల్లో పనిచేసి అక్కడి ప్రజలందరికీ సుపరిచితుడు కావడంతో మహిళా సంఘాల వివోఏలు ప్రతినిధులు భారీగా తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.ఈ అంతిమయాత్రలో డీపీఎంలు అనిల్,దాసు శ్రీకాంత్,చంద్రశేఖర్,ఏపీఎంలు శ్రీనివాస్,కిరణ్,వేణు,రమ,క్రాంతి,జయశ్రీ,శ్రీలత, ప్రభాకర్,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు) ఎల్లయ్య,శంకరయ్య,మోహన్ బాబు,గోలి కొమురయ్య,స్వామి,రమేష్,ధనుంజయ,దేవేంద్ర, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సీసీలు,వివోఏలు, మహిళా సమైక్యల ప్రతినిధులు,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు అలర్ట్.. ఫలితాలు వచ్చేది అప్పుడేనట..

పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి.. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంటుంది.. కాగా.. తెలంగాణలో మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 (బుధవారం)తో ముగిశాయి. మొత్తం 2,650 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించగా.. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలుస్తోంది.. పలు ప్రాంతాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనలు మినహా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో.. తెలంగాణ ఎస్సెస్సీ బోర్డు మూల్యాంకనం నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ ఏప్రిల్ 7 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 శిబిరాల్లో సమాధాన పత్రాల స్పాట్ మూల్యాంకనాన్ని నిర్వహించనుంది. దీని తర్వాత ఫలితాలు వెలువడనున్నాయి.. మూల్యాంకనం పూర్తవ్వడానికి దాదాపు 20 రోజులు పడుతుంది. ఆ తర్వాత ఫలితాలను వెల్లడించనున్నారు. అయితే.. పరీక్ష ముగిసిన ఒక నెలలోపు ఫలితాలను వెల్లడించినట్లు ఒక సీనియర్ అధికారి తెలిపారు.టెన్త్ పరీక్షలు పూర్తికావటంతో ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అయితే, టెన్త్ ఫలితాలు ఏప్రిల్ చివరి వారంలో లేదా మే నెలలో వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం.. తెలంగాణ టెన్త్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్లో తనిఖీ చేసుకోవచ్చు. ఈసారి రాష్ట్ర ప్రభుత్వం గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి విద్యార్థులకు మార్కులు కేటాయిస్తుంది. ఎక్స్‌టర్నల్ పరీక్షలకు 80 మార్కులు, ఇంటర్నల్ పరీక్షలకు 20 మార్కులు కేటాయించారు. ప్రస్తుతం.. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయని.. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

# చంద్రబాబు సర్కార్ సంచలన నిర్ణయం..

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం సమావేశమైన ఏపీ కేబినెట్.. పలు కీలక అంశాలకు ఆమోదం తెలిపింది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం పేరుతో పల్లెకు పోదాం ఛలో ఛలో అంటోంది ఏపీ ప్రభుత్వం. 2 రాత్రులు, 3 పగళ్లు %ఖూా%లు ప్రజలతో మమేకమవ్వాలి. ప్రజాప్రతినిధులు కూడా నెలకు 4 రోజులు పల్లె నిద్ర చేసి పల్లెల్లో సమస్యలు పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం.. ప్రజాప్రతినిధులతోపాటు.. ముఖ్యకార్యదర్శులు కూడా పల్లెనిద్రలో పాల్గొని.. పలు సమస్యలు పరిష్కరించడం, అలాగే అభివృద్ధికి రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించనున్నారు.రూ.710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ

త్రీ స్టార్, ఆ పైబడిన హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజును కూడా భారీగా తగ్గించింది. గతంలో ఈ ఫీజు 65లక్షలు ఉంటే.. ఇప్పుడు 25 లక్షలకు తగ్గించింది. 710కోట్ల రూపాయల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చింది. నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కేంద్రం సహకారంతో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించబోతోంది ఏపీ ప్రభుత్వం.

నోడల్ ఏజెన్సీగా డ్రోన్ కార్పొరేషన్..

ఇప్పటివరకూ స్టేట్ ఫైబర్‌నెట్‌లో భాగంగా ఉన్న డ్రోన్ కార్పొరేషన్‌ను విడదీసింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది.మరో ప్రైవేట్ పోర్ట్

మరోవైపు అనకాపల్లిలోని డీ.ఎల్.పురం దగ్గర మరో ప్రైవేట్ పోర్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం ఈ పోర్ట్‌ను ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో 55వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్న ఆర్సెలార్ మిట్టల్.. 2029నాటికి స్టీల్ ఉత్పత్తి ప్రారంభించనుంది.



# మాట నిలబెట్టుకుంటున్న మంత్రి నారా లోకేష్..

దశాబ్దాల సమస్యను 10నెలల్లో పరిష్కరించానని, అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసు గెలిచానన్నారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో మంగళగిరిలో జేసీబీ పాలన చూశామన్న లోకేశ్, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి ఉచితంగా శాశ్వత పట్టాలు అందించామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉ ండవల్లిలో తొలిపట్టాను అందజేశానని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో గత పదిహేనేళ్లుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి లోకేష్ ఇంటికెళ్లి బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. మంగళగిరిలో పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కీలకమైన హామీ నెరవేర్చానన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో స్థానిక ప్రజలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. వీరిని వేరే ప్రాంతాలకు పంపితే అక్కడకు వెళ్లి ఇల్లు నిర్మించుకోవడం ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని. అందుకే వారి కష్టాలు చూశాకే అధికారంలోకి వచ్చాక బట్టలు పెట్టి మరీ శాశ్వత పట్టాలు ఇస్తానని చెప్పానన్నారు. ఆ హామీని ఈరోజు నెరవేర్చుతున్నందుకు ఆనందంగా ఉందన్న లోకేష్.. తొలివిడతగా 3వేలమంది శాశ్వత పట్టాలు అందజేస్తున్నామని తెలిపారు.2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి తొలిసారి పోటీచేసి 5,300 ఓట్లతేడాతో ఓడిపోయానని, మొదటి రోజు బాధపడ్డా, రెండో రోజునుంచి మంగళగిరి ప్రజల మనసు గెలిచేందుకు ప్రయత్నించానన్నారు. గత అయిదేళ్లుగా సొంత నిధులతో నియోజకవర్గంలో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామని తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత తాగునీటి ట్యాంకర్లు, సొంత డబ్బుతో ఉచితంగా గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, వైద్యసేవల కోసం ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం మంగళగిరి ప్రీమియర్ లీగ్, ప్రతి గ్రామానికి స్పోర్ట్స్ కిట్స్ ఇచ్చాం. మంగళగిరి ప్లేగ్రౌండ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో 50వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారని, మంగళగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 3వ అతి పెద్ద మెజారిటీ 91వేలతో నన్ను గెలిపించారు. ఈ ఘనవిజయంతో నాలో కసి, బాధ్యత పెరిగిందన్నారు. మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంరాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. ఇందులో భాగంగా పార్కులు, ప్లేగ్రౌండ్లు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నాం. మంగళగిరిలో మోడరన్ రైతుబజార్ నిర్మాణం, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధునీకరణ, మంగళగిరి ప్రజల కల అయిన వంద పడకల హాస్పటల్ ను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. స్థానిక సంస్థల నిధులు, సిఎస్ ఆర్ ఫండ్స్ తో గత పదినెలల్లో మంగళగిరి నియోజకవర్గంలో 50 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి లోకేష్ తెలిపారు. ఉండవల్లిలో రాజమండ్రి గోవిందు కుటుంబానికి ఇచ్చిన పట్టా రిజిస్ట్రేషన్ విలువ రూ.9లక్షలు. మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. గతంలో మాదిరి బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడం లేదు. పేదల దశాబ్దాల కల నెరవేరుస్తున్నాం. అటవీ భూముల్లో నివసించే వారికి ఆయాశాఖలతో మాట్లాడి జాగ్రత్తగా సమస్య పరిష్కరించాల్సి ఉంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో నివసించే ప్రజలకు మూడువిడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ తెలిపారు. ప్రస్తుతం 150 గజాల్లోపు ఉంటున్న 3వేలమందికి పట్టాలు ఇస్తున్నాం. 2వవిడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి ఇస్తామని, 3వవిడత మిగిలిన వారందరికీ పట్టాల అందజేతకు చర్యలు తీసుకుంటామన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..